RNI No. APTEL/2010/ 36692 AKSHARA PRAKASAM aksharaprakasam@gmaiil.com

# అక్షర ప్రకాశం

Published From Prakasam People News Paper

సంపుటి : 15 సంచిక : 32 నవంబర్ 1 శనివారం 2025 ఎడిటర్ : బైరపునేని శ్రీనివాసరావు ప్రకాశం పేజీలు : 4 వెల - 2

- మొంథా తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- తుపాను నష్టంపై కేంద్రానికి తక్షణ నివేదికకు ఆదేశం
- శాటిలైట్ చిత్రాలతో నీటమునిగిన పొలాల గుర్తింపు
- యుద్ధప్రాతిపదికన పొలాల నుంచి నీటిని మళ్లించాలని సూచన
- తుపాను విధుల్లో ఉత్తమ సేవలు అందించిన 100 మందికి సన్మానం

## తుఫాను నష్టంపై ప్రధాని మోదీతో

# వ్యక్తిగతంగా మాట్లాడతా



(అక్టోబర్ 31) : మొంథా తుపాను కారణం గా రాష్ట్రంలో జరిగిన ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వానికి తక్షణమే ప్రాథమిక నివేదిక సమర్పిం చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలని, తుది నివేదిక అందేలోపు తక్షణ సాయం కోరాలని సూచించారు. ఈ విషయమై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడ తానని ఆయన తెలిపారు. తుఫాన్ అనంతర సహాయక చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాల నుంచి యుద్ధప్రాతిపదికన నీటిని మళ్లించి రైతులను ఆదుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి, శనివారం నాటికల్లా ఆ నీటిని పూర్తిగా మళ్లించే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. పంట దిగుబడి తగ్గిపోకుండా ఉండేందుకు శాస్త్రవేత్తల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా బాపట్ల జిల్లాలోనే అత్యధికంగా 60 శాతం వ్యవసాయ క్షేత్రాలు నీట మునిగినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాపట్ల జిల్లాలో ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని అధికారులు సీఎంకు హామీ ఇచ్చారు. మరోవైపు, కృష్ణా నదిలో వరద ఉధృతి ప్రస్తుతం తగ్గిందని అధికారులు వెల్లడించారు.

మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 100 మంది సిబ్బందిని గుర్తించి సన్మానించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.

## కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్

# శంకుస్థాపన

- కుంచనపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి
- ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్



తాడేపల్లి (అక్టోబర్ 31) : మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం కుంచనపల్లి లో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణా దేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు గ్రామస్థులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాణసంచా మోతలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంత్రి లోకేశ్ ఆలయ పునఃనిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసిన ఆయన, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ధాన్యాదివాసంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ శంకుస్థాపన మహోత్సవంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రవి ప్రియ మాల్ లో ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ప్రారంభించిన దామచర్ల












ఒంగోలు ( అక్షర ప్రకాశం ) ( 01 నవంబర్ )

**ఒంగోలు కు కొత్తదనాన్ని పరిచయం చేయాలంటే అది కందిరవిశంకర్ గ్రూపుకే సాధ్యం.**

**రవి ప్రియ మాల్ లో ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ప్రారంభించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ గారు,నిర్వాహకులకు అభినందనలు.**

ఒంగోలుల్లో ఏదైనా కొత్తదనాన్ని పరిచయం చేయాలంటే అది ఒక్క కంది రవిశంకర్ కు మాత్రమే సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు గారు అన్నారు. ఒంగోలు రవి ప్రియ మాల్ లో కంది రవిశంకర్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఒంగోలు నూతనంగా ఏర్పాటు చేసిన ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు గారు ప్రారంభించి నిర్వాహకులైన కంది సాయినాథ్ కంది విష్ణుమోహన లను అభినందించారు.ప్రారంభించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఒంగోలు ప్రజలకు ఏదో ఒక కొత్తదనాన్ని పరిచయం చేసేందుకు కంది రవిశంకర్ %�d%ఫ్యామిలీ ముందుంటారని తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటాడని వాటి వల్లే ఒంగోలు నగరానికి కార్పొరేట్ కళ వస్తుందని పేర్కొన్నారు.తాజాగా ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఇక్కడ స్థాపించడం మంచి శుభ పరిణామం అన్నారు.చిన్నపిల్లలతో పాటు పెద్ద వాళ్ళు కూడా సరదాగా ఎంజాయ్ చేసేందుకు ఎన్నో అద్భుతమైన గెమింగ్స్ ఏర్పాటుచేసారని అన్నారు.ఏపీలో ఎక్కడా లేని విధంగా అనేక ఆటలకు సంబంధించిన ఆర్టికల్స్ ఇక్కడ ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు.రవిశంకర్ గ్రూప్స్ యండి కంది రవిశంకర్ గారు మాట్లాడుతూ అనేక రకాలైన గేమ్స్ తోపాటు చిన్న పిల్లల బర్తడే లు చేసుకోవాలంటే ఇది అనువైన ప్లేస్ అని,అతి తక్కువ ఖర్చుతో ఇక్కడ చక్కగా పిల్లల బర్త్డేలు చేసుకోవచ్చని అన్నారు.ఇక్కడ బిగ్గెస్ట్ బంపర్ కార్ జోన్,ఫ్యామిలీ వర్చువల్ రియాలిటీ జోన్,బర్త్డే పార్టీ జోన్ ఇంకా అనేక రకమైన అంశాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. ఎప్పటినుండో తన వ్యాపార అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కు సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ గారికీ రవిశంకర్ గారు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఫన్ఫినిటీ బ్రోచర్ ఆవిష్కరించారు, అలానే సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ గారు,ఉడా చైర్మన్ షేక్ రియాజ్ గారు రవిశంకర్ గారికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నగర కార్పొరేషన్ చైర్మన్ గంగాడ సుజాత, పి డి సి సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య మండవ మురళీకృష్ణ ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఫౌండర్ సీఈవో కంది సాయినాథ్, ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ డైరెక్టర్ కంది విష్ణు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవ్య రమటాలజీ మరియు అర్థరైట్ స్ హాస్పిటల్ ను ప్రారంభించిన దామచర్ల జనార్ధన్





**ఒంగోలు, అక్షర ప్రకాశం, ( 01 నవంబర్ ) :** ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర పెట్రోల్ బంక్ ఎదురు శుక్రవారం నాడు శ్రీ భవ్య రమటాలజీ మరియు అర్థరైట్ స్ హాస్పిటల్ కు ముఖ్య అతిధులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు , పి.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మరియు కమ్మ సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ పాల్గొన్నారు. శ్రీ భవ్య రమటాలజీ మరియు అర్థరైట్ స్ హాస్పిటల్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ఒంగోలు ప్రాంతంలో ఒంగోలు ప్రాంతంలో కిమ్స్ హాస్పిటల్ లో మాత్రమే అర్థరైట్ స్ అందుబాటులో ఉన్నారని అన్నారు. ప్రత్యేకంగా డాక్టర్ చింతల భవ్య రమటాలజీ మరియు అర్థరైట్స్ క్లినిక్ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. డాక్టర్ భవ్య హైదరాబాద్ యశోద హాస్పటల్లో అనుభవజ్ఞులైన ఒంగోలులో ప్రత్యేకంగా ప్రారంభించడం సంతోషంగా ఉందని, రమటాలజీ మరియు అర్థరైట్ స్ ఎవరికైనా ఇబ్బంది వస్తే విజయవాడ, హైదరాబాద్ వెళ్లకుండా ఒంగోలోని ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేయటం ఒంగోలు ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తెలియజేశారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ ఢిల్లీలో చదువుకొని హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో రచటాలజీ ఆర్థరైట్స్ అనుభవజ్ఞులైన శ్రీ భవ్య రమటాలజీ మరియు అర్థరైట్ స్ హాస్పిటల్ ను ఒంగోలులో ఎమ్మెల్యే రామచర్ల జనార్ధన్ రావు చేతుల మీదుగా హాస్పిటల్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఒంగోలు వరిసర ప్రాంతాల్లో రమటాలజీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని వారు హైదరాబాదు విజయవాడ వెళ్లి తీసుకోవడం జరుగుతుందని, ఇప్పుడు మన ఒంగోలులో ప్రజలకు మంచి సేవ చేయాలనేటువంటి ఉద్దేశంతో డాక్టర్ భవ్య ఏర్పాటు చేశారని తెలియజేశారు.

డాక్టర్ భవ్య మాట్లాడుతూ హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో రెండు సంవత్సరాలు పనిచేశానని, ఒంగోలు వరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు అక్కడికి ఎక్కువగా వచ్చే వారిని వారికి సరైనటువంటి ట్రీట్మెంట్ అందక ఎన్నో ఇబ్బందులు పడేవారిని, ఒంగోలులో ఫస్ట్ స్టేజి లో ఉన్నప్పుడే ట్రీట్మెంట్ కరెక్ట్ చేసినట్లయితే చివరి స్టేజి వరకు పేషెంట్లు ఎవడు వెళ్లరని అందు నిమిత్తం ఒంగోలులో ప్రారంభించామని ఆమె తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఒంగోలు వరిసర ప్రాంతాల ప్రజలు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమార్ శ్రావణ్, కమల సర్నింగ్ హెరామ్ డాక్టర్ కమల, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు విజయ రాఘవరావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి జాలాది మణిబాబు, తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు బందారి మదన్, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ఏలేరు వరద నీరు నష్టాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



పిఠాపురం, అక్షర ప్రకాశం (అక్టోబర్ 31) : మొంథా తుఫాను రక్షణ, సహాయ చర్యల్లో భాగంగా కాకినాడ జిల్లాలోని తీర, లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పించామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అమరావతి నుండి కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో మెంథా తుఫాన్ అనంతర చేపట్టిన సహాయ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సహాయం పునరావాస కార్యక్రమా చేపట్టడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మెంథా తుఫాన్ ప్రభావం ఉన్న కుటుంబాలకు బాధితులకు నిత్యవసర వస్తువులు, నగదు పంపిణీ పై జిల్లా అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కాకినాడ జిల్లాలో తుఫానులో చేపట్టిన కార్యక్రమాలు, తుఫాను అనంతరం చేపట్టిన సహాయక కార్యక్రమాలు గురించి ఉపముఖ్యమంత్రి కి వివరించారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో మొంథా తుఫాను ప్రభావానికి జిల్లాలో 21 మండలాల్లోని 68 గ్రామాలు, 7 పట్టన ఆవాసాలల్లో మొత్తం 434 పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు సిద్ధం చేసి 97 కేంద్రాలను తెరిచామని, 48,025 మంది ప్రజలు ప్రభావితం అయ్యారని, తుఫాను తాకిడికి గురికాగల ప్రాంతాలు, పూరి గుడిసెలు, బలహీన గృహాలలో నివశిస్తున్న తుఫాను ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, త్రాగునీరు, ఇతర కనీస వసతులు కల్పించామని తెలిపారు.

జిల్లాలో 50 మంది సభ్యులతో కూడిన రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 50 మంది సభ్యులతో ఒక ఎస్డిఆర్ఎఫ్ బృందం రక్షణ, సహాయక సేవలలో పాల్గొన్నారని వివరించారు. జిల్లా లో మంథా తుఫాన్ వల్ల సంభవించిన నష్టం ప్రాథమిక అంచనాలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో 42,000 మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం నిన్నటి నుండే ప్రారంభించడం జరిగిందని ఆయన వివరించారు.

తుఫాను వల్ల 61 ఇళ్లు డ్యామేజ్ అయ్యాయని, వ్యవసాయ శాఖకు సంబంధించి 33,596 మంది రైతులకు సంబంధించి 21 వేల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, హార్టికల్చర్ కు సంబంధించి 1201 మంది రైతులకు సంబంధించి 668 హెక్టార్లు పంటకు నష్టం వాటిల్లిందని ఆయన వివరించారు. జిల్లాలో ఐదు పశువులు మరణించాయని, ఆరు బోట్లు డ్యామేజ్ అయ్యాయని, తుఫాను వల్ల జిల్లాలో 13 కిలోమీటర్ల ఆర్ & బి రోడ్లు డ్యామేజ్ అయ్యాయని వీటి అంచనా విలువ సుమారు 6 కోట్లు రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ కు సంబంధించి 14 కిలోమీటర్ల రోడ్డు దెబ్బతిన్నదని దినికి సుమారు 14 లక్షల రూపాయలు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు.

జిల్లాలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కు సంబంధించి జరిగిన నష్టం సుమారు 13 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఆయన వివరించారు. జిల్లాలో కరెంట్ స్తంభాలు విరిగిపోవడం, పడిపోవడం, పిడర్స్ పై ప్రభావం చూపడం , సబ్ స్టేషన్ ల పై ప్రభావం చూపడం, పోల్స్ డ్యామేజ్, 11 కెవి కండక్టర్లు డామేజ్ తదితర వాటికి విద్యుత్ శాఖకు సంబంధించి ఒక కోటి 67 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని కాకినాడ కలెక్టర్ కలెక్టర్ షణ్మోహన్ సగిలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. రెండు రోజుల్లో పూర్తి నష్టం అంచనాలు పూర్తవుతాయని జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**- పోలీస్ సిబ్బంది చేత స్వయంగా జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ**

**- జెండా ఊపి "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ప్రారంభించిన బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉ మా మహేశ్వర్**

బాపట్ల, అక్షర ప్రకాశం (అక్టోబర్ 31) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్క రించుకొని జిల్లా ఎస్పీ బి.ఉ మామహేశ్వర్ అక్టోబర్ 31న శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రాష్ట్రీయ ఏక్తా దివస్" (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించారు.



కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ పుష్పమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పోలీస్ సిబ్బంది, విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేపించి తదుపరి "రన్ ఫర్ యూనిటీ" (జాతీయ సమైక్యత పరుగు) కార్యక్రమానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 2 కిలోమీటర్ల వరకు జరిగిన జాతీయ సమైక్యత పరుగులో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్సీసీ విద్యార్థులు పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి బాపట్ల పట్టణంలోని చీలి రోడ్డు మీదుగా ప్లై ఓవర్ వరకు జాతీయ సమైక్యత పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి ప్రారంభమైన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఈరోజుతో ముగుస్తున్నాయన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని "రాష్ట్రీయ ఏక్తా దివాస్" (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ చరిత్రలోనే అపూర్వమైన నాయకుడని అతని యొక్క దూర దృష్టి, ధైర్యం వలన స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో ఉన్న 560 సంస్థానాలను ఏకం చేసి అఖిలభారత నిర్మాణానికి పునాది వేయడం జరిగిందని తెలిపారు.

ఐక్యత లేకుండా బలం లేదు. బలం లేకుండా పురోగతి లేదు,అనే సిద్ధాంతం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నమ్మి ఆచరించటం వలన దేశంలో శాంతి, సోదర భావం నెలకొన్నాయని తెలిపారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం శాంతి భద్రతల గురించి, దేశ భద్రత గురించి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికని తెలిపారు. పోలీస్ వ్యవస్థ అనేది కేవలం చట్టాన్ని అమలు చేయడానికి మాత్రమే కాకుండా ప్రజలకు రక్షణ కారకులుగా, శాంతి దూతలగా, దేశ పురోగతిలో భాగస్వాములై ఉన్నారని, ఈ పరుగు ద్వారా ఐక్యత భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి, మొదటి హెూం మంత్రిగా పనిచేసిన భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని 2014 వ సంవత్సరం నుండి "రాష్ట్రీయ ఏక్తా దివస్" గా దేశమంత నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఏ.ఆర్ డీఎస్పీ పి.విజయ సారథి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, పట్టణ సీఐ ఆర్.రాంబాబు, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ సీఐ బి.హరికృష్ణ, ఆర్ఐ లు షేక్.మౌలుద్దీన్, శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారీస్థాయిలో బాపట్లలో భారత్ ఏక్తా ర్యాలీ

**- రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**




బాపట్ల, అక్షర ప్రకాశం (అక్టోబర్ 31) : బాపట్ల పట్టణంలో శ్రీ ఛత్రపతి శివాజీ స్మారక సేవా సమితి వారి ఆధ్వ ర్యంలో భారీస్థాయిలో జరిగిన భారత్ ఏక్తా ర్యాలీ లో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షు లు తాండ్ర సాంబశివరావు. బాపట్ల పట్టణం లో ఇంత పెద్ద ఎత్తున భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి సందర్భంగా భారీస్థాయిలో భారత్ ఏక్తా ర్యాలీ నిర్వహించటం సంతోష దాయకం అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. బాపట్ల పట్టణం లోని మున్సిపల్ హై స్కూల్ నుండి టౌన్ హాల్ వరకు జరిగిన ర్యాలీని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించగా, వివిధ రాజకీ య పార్టీల నాయకులు, సమా జసేవకులు, అనేక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాపట్ల పట్టణంలో భారత్ ఏక్తా ర్యాలీ సందర్భంగా తిరంగా జెండాలు చేతబూని, భారత్ మాతకు జై నినాదాలతో హెూరెత్తించారు.

టౌన్ హాల్ ప్రాంగణంలో జరిగిన సభలో బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు తోపాటు పలువురు వక్తలు ప్రసంగించారు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా విడివిడిగా ఉన్న అనేక సంస్థానాలను భారతదేశంలో కలపటం వలన భారతదేశ సమైక్యతను కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని భారత్ ఏక్తా దివస్ గా జరుపుకుంటారు అని తెలియ జేసి, భారతీయులు అందరికి శుభా కాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, ప్రముఖ బీజేపీ నాయకులు మోహన్ గౌడ్, తిలక్, కోట్రా శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు, శర్మ, బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయి పటేల్ కు ఘన నివాళి బీజేపీ నాయకులు

గిద్దలూరు, అక్షర ప్రకాశం (అక్టోబర్ 31) : భారత దేశం ఉక్కు మనిషి స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ ఆధ్వర్యం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని సర్దార్ వల్లభాయి పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మునగ నూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, రాచర్ల మండల నాయకులు డి మహేష్



మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడు తూ స్వదేశీ సంస్థానాల విలీనం కోసం మొదటి ఉప ప్రధాన మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్ ఎంతో కృషి చేశారని, అలాగే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు వల్లభాయి పటేల్ ఆశయ సాధన కు పార్టీ నాయకులు కార్యకర్తలు పాద యాత్రలు చేయాలని సూచించడం జరిగింది.

# ఆపదలో నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అండగా ఉంది

## - బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు




బాపట్ల, అక్షర ప్రకాశం (అక్టోబర్ 31) : సీయం సహాయ నిధి నుండి - రూ. 46,01,179/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 84 మంది లబ్దిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుం దని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని, అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న ఏలేరు



గొల్లప్రోలు, అక్షర ప్రకాశం (అక్టోబర్ 31) : మొంథా తుఫాన్ నేపధ్యంలో భారీగా వర్షాలు కురవడంతో ఎగువ నుంచి ఏలేరు జలాశయానికి నీరు భారీగా చేరుకోవడంతో దిగువకు విడుదల చేస్తున్నారు. దాంతో మండలంలోని రాపర్తి గ్రామంలో ఉన్న ఏలేరు కాలువ(గొర్రెఖండి) ఉధృతంగా ప్రవహిస్తోంది. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఏలేరు వరద నీరు వల్ల సదరు కాలువకు గండిపడి పొలాలు నిండ నీట మునిగాయి.

నీటితో పాటు ఇసుక కూడా పొల్లాలోకి చేరడంతో ఇసుక మేట్లు వేశాయి. దాంతో రైతులు తమ పంట పోవడంతో తీవ్రంగా నష్టపోయారు.స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమను ఆదుకునేందుకు అన్ని చర్యలు చేపడతారని ఏలేరు వరద ముంపు నుంచి తమను ఆదుకుంటారని రైతులు ఆశించారు. కానీ గండ్లు పూడ్చడంలో అధికారులు సరైన శ్రద్ధ తీసుకోలేదని నాసిరకంగా పూడ్చరని రైతులు ఆరోపిస్తున్నారు. తూతు మంత్రంగా ఇసుక, కంకర వేసి గండిని పల్లంగా పూడ్చారని దాంతో పైకి బాగా ఉన్న కింద నుంచి జల్లా ఒలిచి నీరుకింద నుంచి పొలాల్లోకి చేరుతోందన్నారు.

గురువారం రాత్రి అధికారులు ఒక లారీ ఇసుక, 300 సంచులు అందజేశారని ఉదయం నుంచి వాటిలో ఇసుక నింపు కుని తామే గండి పడిన ప్రాంతంలో గట్టును బలంగా ఉండేలా సరిచేసుకుంటున్నామని తెలిపారు.ఎగువ నుంచి నీరు విడుదల చేస్తే మళ్ళీ గండిపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పొలాలు నిండా మునిగి నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండి పడిన కింద ప్రాతంలో సుమారు 2000 ఎకరాల పంట పొలాలు ఉన్నాయని ఒకవేళ గండి పడితే ఇప్పటికీ పెట్టిన పెట్టుబడి ఎంత ఏలేరు నీటి పాలు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండ్లు నాసిరకంగా పూడ్చడం వల్లనే తాము మళ్ళీ ఏలేరు వరద ముప్పుకి గురై తమ పంటలో నష్టపోయే పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్వికెపి డిగ్రీ కాలేజ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

పొదిలి, అక్షర ప్రకాశం (అక్టోబర్ 31) : ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో నీ ఎస్వికెపి డిగ్రీ కాలేజ్‌లో పొదిలి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు జరిగాయి. 150వ జన్మదినాన్ని పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. రామకోటయ్య కంప్యూటర్ లెక్చరర్ వి .కృష్ణంరాజు, కామర్స్ లెక్చరర్ జి .రమేష్ బాబు, కే .వాసు ఎంఎల్ఎస్. ప్రమీల రాణి .పి .ఆంజనేయులు, D.మాధవరావు, పి .కోటేశ్వరరావు మరియు వాచ్మెన్ పుల్లలచెరువు. శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

Published by : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. , Printed by : Nannuri Subba Rao, Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Printed at : Vijaya Printers (offset Printing), Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Published from : Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Editor : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Cell : 9848997263, E.mail : aksharaprakasam@gmail.com,